# సిద్దిపేట సంగారెడ్డి మెదక్



గురువారం 4 జూన్ 2026 పేజీలు : 10

## ప్రియతమ నేతపై చెరగని 'రాజు' ముద్ర




- నర్సాపూర్‌లో అంబరాన్నంటిన మాజీ మంత్రి హరీశ్‌రావు జన్మదిన వేడుకలు
- భారీ చిత్రపటానికి పూలమాలలు, క్షీరాభిషేకం.. టపాసుల హోరు, కేక్ కటింగ్‌తో
- సంబరాలు నిజమైన అభిమాని అంటే ఇతనే అంటూ ముక్తకంఠంతో కొనియాడిన స్థానికులు

## ఘనంగా సైకిల్ డే సంబరాలు..




- మై భారత్ యువ భారత్ ఆధ్వర్యంలో సైకిల్ డే,,,,
- కేంద్ర ప్రభుత్వం క్రీడలకు క్రీడ కార్యక్రమాలకు బాసటగా నిలుస్తుంది,,,,,
- సిద్దిపేట మై భారత్ యువ భారత్ ప్రోగ్రాం అధికారి కిరణ్,

## ఉపాధి హామీ పనిలో విషాదం



- వడదెబ్బతో కూలీ మృతి
- మృతుడి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం
- ప్రభుత్వ సహాయం కోసం అధికారులకు విజ్ఞప్తి



# ఉపాధి హామీ పనిలో విషాదం..





- వడదెబ్బతో కూలీ మృతి
- మృతుడి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం
- ప్రభుత్వ సహాయం కోసం అధికారులకు విజ్ఞప్తి

**అందోల్, (ప్రజా జ్యోతి):** నేరేడు గుంట గ్రామపంచాయతీ పరిధిలోని మక్తాగూడెం గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బేగరి సుధాకర్ (55) మంగళవారం ఉపాధి హామీ పనులకు వెళ్లిన సమయంలో తీవ్ర ఎండల కారణంగా వడదెబ్బ తగిలి అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. కష్టపడి కుటుంబాన్ని పోషిస్తున్న సుధాకర్ ఆకస్మిక మరణం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ సాయికిరణ్ యాదవ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబానికి తక్షణ సాయంగా తన తరపున రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే ఈ ఘటనను సంబంధిత అధి కారుల దృష్టికి తీసుకె ళ్లినట్లు సర్పంచ్ తెలిపారు. బేగరి సుధాకర్ వడదెబ్బ కారణంగా మృతి చెందిన నేపథ్యంలో అధికా రులు ప్రాథమిక వివరాలను నమోదు చేసుకుని, ప్రభుత్వ నిబంధనల మేరకు ఆర్థిక సహాయం అందేలా ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. కాగా బుధ వారం గ్రామంలో జరుగిన అంత్యక్రియల కా ర్యక్రమం లో ఉపసర్పంచ్ కోదండ ఈశ్వర్, వార్డు సభ్యు లు, మాజీ ఎంపీటీసీ సంగ మేశ్, గ్రామ పెద్దలు మరి యు పలువురు గ్రామ స్తులు పాల్గొని మృతునికి ఘన నివా ళులు అర్పిం చారు. బేగరి సుధాకర్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ తీరని దుఃఖాన్ని భరించే మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. గ్రామీణ కూలీల భద్రత, తీవ్ర ఎండల సమయంలో ఉపాధి హామీ పనుల నిర్వహణపై మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.



# ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు





ఫోటో ఉంది

**హత్నూర 3 జూన్ (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తా దగ్గర బుధవారం నాడు మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు బి ఆర్ ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని కేకు కట్ చేసి పంచిపెట్టారు. బి ఆర్ ఎస్ నాయకులు కేకు ఒకరికి ఒకరు తినిపించుకుంటూ సాయి బాలాయ్ తీసుకుంటూ జన్మదిన వేడుకలు సంతోషంగా జరుపుకున్నారు.హరీష్ రావు లాంగ్ లీవ్,హరీష్ రావు లాంగ్ లీవ్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ టపాకాయలు పేల్చి తమ నాయకుడు మాజీ మంత్రి హరీష్ రావు లాంటి ట్రిబుల్ షూటర్ లీడర్ తెలంగాణలో లేరని నినాదాలు చేస్తూ సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు శివ శంకర్ రావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆషా జ్యోతి,పేదల పెన్నిధి,రాష్ట్ర అభివృద్ధి కృషీవలుడు మాజీ మంత్రి హరీష్ రావు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆ భగవంతుని కోరారు.ఈకార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి,మాజీ ఎంపీ పి వావిలాల నర్సింలు,యువజన నాయకులు తుమ్మలపల్లి కిషోర్,అంబటి అర్జున్,మధు,దౌల్తాబాద్ పట్టణ అధ్యక్షుడు అజ్జు,సిరిపురం మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్,మాజీ సర్పంచ్ కృష్ణ,మాజీ ఎంపీ టి సి ఆగమయ్య,శంకర్,రాము,గొల్ల కృష్ణ టిఆర్ఎస్ ఎంపిటిసిలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేటలో ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు

ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలు
అధిరోహించాలని నాయకుల ఆకాంక్ష



**అందోల్, (ప్రజా జ్యోతి):** జోగిపేట పట్టణంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీష్ రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు మాజీ ఏఎంసీ చైర్మన్ డి.బి. నాగభూషణం, చాపల వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి, హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. హరీష్ రావు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, ఉద్యమ నాయకుడిగా ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన నుంచి రాష్ట్ర అభివృద్ధి వరకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధితో పాటు అందోల్ నియోజకవర్గ అభివృద్ధికి హరీష్ రావు విశేష కృషి చేశారని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా హరీష్ రావు నిలిచారని తెలిపారు. హరీష్ రావు ఆయురారోగ్యాలతో నిండి, మరిన్ని ఉన్నత పదవులు అధిష్ఠించి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. జోగిపేట పట్టణ ప్రజలు, అందోల్ నియోజకవర్గ ప్రజల తరఫున ఆయనకు హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బిర్ల శంకర్, మహేష్ యాదవ్, శంకర్ రావు, రఫిక్, పెండా గోపాల్, దాసరి దుర్గయ్య, మన్నే పరిపూర్ణం, మొగులయ్య, పల్లె వెంకటరమణ, పోచయ్య, నాసర్ ఖాన్, బరుడి వీరేశం, పట్లూరి శ్రీనివాస్, బాజీ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నాగల్గిద్ద ఎంపీడీవో స్పందన దుర్గ సస్పెండ్

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 3:** నాగల్గిద్ద మండల ఎంపీడీవో స్పందన దుర్గను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సస్పెండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఎలాంటి ముందస్తు సెలవు అనుమతి తీసుకోకుండా విధులకు గైర్హాజరైనందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు అధికార వర్గాల సమాచారం. విధులకు హాజరు కాకపోవడాన్ని జిల్లా కలెక్టర్ తీవ్రంగా పరిగణించినట్లు తెలుస్తోంది. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించినందుకు స్పందన దుర్గపై సస్పెన్షన్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




-పాతికేళ్ల తర్వాత గురువులతో కలయిక..
జిన్నారం జడ్పీ ఉన్నత పాఠశాల 2000-2001 బ్యాచ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు.

**జిన్నారం/ప్రజాజ్యోతి (జూన్03)** దాదాపు పాతికేళ్ల తర్వాత తమ బాల్య స్నేహితులు, చదువు చెప్పిన గురువులను ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థుల ఆనందానికి అవధులు లేకపోయాయి. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, గురువుల ఆశీస్సులు పొందుతూ జిన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-2001 విద్యా సంవత్సరం విద్యార్థులు నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. మాధారం శివారులోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమం ఆప్యాయత, అనుబంధాలకు ప్రతీకగా నిలిచింది. దాదాపు 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న సహాధ్యాయులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. పాఠశాల రోజుల్లో జరిగిన సరదా సంఘటనలు, తరగతి గదుల అనుభవాలు, క్రీడా పోటీలు, వార్షికోత్సవాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సందడిగా గడిపారు. కొందరు తమ వద్ద భద్రపరచుకున్న పాత ఫోటోలను చూపించుకుంటూ ఆ రోజుల మధుర క్షణాలను మరోసారి ఆస్వాదించారు. ఈ సందర్భంగా తమ జీవితాలకు బాటలు వేసిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. గణితశాస్త్ర ఉపాధ్యాయులు అనంతరెడ్డి, ఆంగ్ల ఉపాధ్యాయులు యాదగిరి, కృష్ణారెడ్డి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బిక్షపతి, తెలుగు ఉపాధ్యాయులు శర్మలను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. గురువుల పట్ల తమకున్న గౌరవం, ప్రేమను చాటుకుంటూ వారి ఆశీస్సులు పొందారు. పూర్వ విద్యార్థులలో పలువురు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవడం గురువులకు ఆనందాన్ని కలిగించింది., ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న తమ శిష్యులను చూసి ఉపాధ్యాయులు గర్వం వ్యక్తం చేశారు. "విద్యార్థుల విజయమే గురువులకు నిజమైన గౌరవం" అని పేర్కొంటూ, జీవితంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. విద్యార్థి దశలో గురువులు అందించిన మార్గదర్శకత్వం తమ జీవితాన్ని తీర్చిదిద్దిందని పలువురు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. క్రమశిక్షణ, విలువలు, సమాజపట్ల బాధ్యత వంటి అంశాలను గురువుల నుంచే నేర్చుకున్నామని గుర్తు చేసుకున్నారు. తమపై గురువుల ప్రేమాభిమానాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ, భవిష్యత్తులో కూడా ఇటువంటి సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించారు. సుమారు 80 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్న ఈ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఆత్మీయతకు, గురు-శిష్య, బంధానికి ప్రతీకగా నిలిచాయి. పాతికేళ్ల తర్వాత కలుసుకున్న ఈ కలయిక అందరి హృదయాలను హత్తుకుని, మరపురాని అనుభూతులను మిగిల్చిందని గురువుల ఆశీస్సులు, స్నేహితుల అనుబంధాలు జీవితాంతం తమతోనే ఉంటాయని పూర్వ విద్యార్థులు భావోద్వేగంగా పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు




**జహీరాబాద్, జూన్ 03(ప్రజా జ్యోతి న్యూస్)** మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే మాణిక్ రావు, కేక్ కట్ చేసి గులాబీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు మాట్లాడుతూ... ఉద్యమ నాయకుడు కేసీఆర్ వెన్నంటి నడిచిన నిజమైన, నికార్సైన గులాబీ సైనికుడు హరీష్ రావు ని అన్నారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కి వెన్నుదన్నుగా నిలుస్తున్న గొప్ప నాయకుడు హరీష్ రావు ని కొనియాడారు. భారత రాష్ట్ర సమితి పార్టీ పార్టీ వెన్నెముక, కష్టకాలంలో నిలుస్తూ.. ప్రజల తరఫున పోరాడుతున్న యోధుడు హరీష్ రావు ని అన్నారు. 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం, 10 ఏండ్ల ప్రభుత్వ పాలనలో నీటి పారుదల, ఆర్థిక మంత్రిగా వారు రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారు. చరిత్రలో నిలిచిపోయే కాళేశ్వర ప్రాజెక్టు సాకారంలో కేసీఆర్ తో పాటు హరీష్ శ్రమ, కృషి మరువలేనిదని అన్నారు. హరీష్ రావు నిండు నూరేళ్ల అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు, ముఖ్యమంత్రిగా తిరిగి కేసీఆర్ ని చేయడంలో హరీష్ రావు నాయకత్వాన్ని తెలంగాణ కోరుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, కౌన్సిలర్ లు అబ్దుల్లా, దీపక్ అప్పి, మహిపాల్, గౌస్ గౌరీ, జాకీర్ ,జాహెద్, జహీరాబాద్ మున్సిపల్ వార్డ్ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు,మాజి సర్పంచ్ లు,మాజి ఎంపీటీసీ లు, బి ఆర్ ఎస్వీ నాయకులు, ఉద్యమకారులు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మన గ్రామం శుభ్రంగా ఉంచుదాం

ఫోటో ఉంది



**హత్నూర 3జూన్ (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని నస్తి పూర్ గ్రామంలో బుధవారం నాడు ప్రభుత్వం ఆదేశాల ప్రకారం జూన్ 1 నుంచి 5వరకు స్వచ్ఛ భారత్ మిషన్ లో బాగంగా పంచాయతీ సిబ్బందితో కలిసి గ్రామ కార్యదర్శి ప్రజలకు గ్రామ పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊర్లో భారీ ఘనద్రవ వ్యర్థాలను గుర్తించి వాటిని తొలగించి ఊరును శుభ్రంగా ఉంచుకోవాలి మరియు ఆరోగ్యము కాపాడుకోవాలి అని ప్రజలకు చెప్పడం జరిగింది. ఇంట్ల వద్దనే చెత్తను నాలుగు రకాలుగా విభజించి పంచాయతీ సిబ్బంది కి ఇవ్వాలని అన్నారు. అలాగే ప్లాస్టిక్ ను నిషేధించి ప్లాస్టిక్ రైతే గ్రామంగా తీర్చిదిద్దడమే నా ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి యాదయ్య, పంచాయతీ సిబ్బంది వెంకటయ్య, శివ్వయ్య, అమృత, మహిళలు పాల్గొన్నారు.

## తాగునీటి పథకాల ఘనత కాంగ్రెస్‌కే: ఎమ్మెల్యే. డాక్టర్ పి సంజీవరెడ్డి

మంచినీటి సమస్య దూరం చేయడానికి కృషి చేస్తాం



**కల్హేర్. 3.జూన్. ప్రజా జ్యోతి** నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలకు తాగునీటి సౌకర్యాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. బోరంచలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, 1983లో అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ మెదక్ ఎంపీగా ఉన్న సమయంలో ఖేడ్, అందోల్ నియోజకవర్గాల పరిధిలోని 165 గ్రామాలకు ఎన్ఏపీ (నాప్) పథకం ద్వారా తాగునీటి సౌకర్యాలు కల్పించారని గుర్తుచేశారు. ఆ పథకానికి నెదర్లాండ్స్ నుంచి వచ్చిన గ్రాంట్లను వినియోగించి ప్రజలకు తాగునీరు అందించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, భగీరథ పథకం పేరుతో భారీ స్థాయిలో అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక భారంలోకి నెట్టిందని ఆరోపించారు. వేసవిలో మంచినీటి ఎద్దడి తట్టుకో వడానికి ప్రభుత్వం నుంచి ఎంతో కొంత నీటి కొరత లేకుండా చూడడం జరిగిందని అలాగే త్వరలో మంచినీటి సమస్య విన్నెంట్ అని పరిష్కారం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు ఎవరో ఏదో చెప్పారని కల్పితలతో ప్రజలను మోసపుచ్చే మాటలు చెప్పమని పని చేసి చూపించడం త్వరలో ఇది సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఇచ్చారు.

## బోర్పట్ల లో ఎష్ట్రవతీవచీఎం పరిశ్రమ ప్రారంభోత్సవం

ఐటీ పరిశ్రమల శాఖ మంత్రులు

దుద్దిల్ల శ్రీధర్ బాబువిద్య వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

దామోదర్ రాజనర్సింహా

ఫోటో ఉంది






**హత్నూర 3జూన్ (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని బోరపట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ష్ట్రవతీవఅఎఎ దీఅశీ శ్రీశీస్త్రఅఎం పరిశ్రమ ప్రారం భోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు వైద్య ఆరో గ్య శాఖ మంత్రి దామో దర్ రాజాన రసింహ రాష్ట్ర ఇండస్ట్రి యల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్పొ్ ేషన్ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసినారు. ఈ సందర్భంగా ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రంలో మెడిసిన్ కు సంబంధించిన కంపెనీ అరబిందో ముందంజలో ఉందని అన్నారు. అంతేగాకుండా ప్రపంచంలోనే 50 దేశాలలో అరబిందో పరిశ్రమ సేవలు వెదజల్లుతున్నాయని అన్నారు. ఈ పరిశ్రమ ప్రారంభోత్సవం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు,సంగారెడ్డి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి మరింత ఊతం లభించనుందని అన్నారు. ఈ పరిశ్రమ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ప్రజాప్రతినిధులు అధికారులు పరిశ్రమ ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి టి.హరీష్ రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం



**జహీరాబాద్, జూన్ 03(ప్రజా జ్యోతి న్యూస్)** మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మది నం బుధవారం 02-06-2026 నిన్నటి రోజు హైదరాబాద్ లో వారిని కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై. నరోత్తం మాట్లాడుతూ... కష్టంలో ఉన్న వారిని ఆరాధించే గుణం, ఆపదలో ఉన్న వారికి నేనున్నానంటూ ఒక అభయహస్తం, నిజమైన నేస్తానికి ప్రాణమిచ్చే గుణం, ఒక క్రమశిక్షణ గల నాయకుడి, కెసిఆర్ విజయ విధేయుడు, బావ, బావమరిదిలా స్వచ్ఛమైన అనుబంధం, అకుంఠిత దీక్ష పట్టుదల గల నాయకుడు, మన భారత రాష్ట్ర సమితి ట్రబుల్ షూటర్, పేదల పెన్నిధి, అని అన్నారు.

## "కృష్ణాపూర్. ఎ.టి.జి.గా సాయిలు. బీబీపేట్ ఎస్. ఏ. ఓ గా నాగేందర్ " క్లస్టర్ బాధ్యతలు స్వీకరించిన అధికారులు

ప్రతి వ్యవసాయ రైతుకు అందుబాటులో ఉంటాను సూచనలు సలహాలు ఇస్తాం.




**కల్హే ర్. 3.జూన్. ప్రజా జ్యోతి** కల్హేర్ మండలంలోని కృష్ణాపూర్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా (ఆటో /అటగ్) సాయిలు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పంటల సాగు విధానాలపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తామని చెప్పారు. ప్రభుత్వం అందించే పథకాలను అర్హులైన ప్రతి ఒక్క రైతుకూ చేరేలా కృషి చేస్తామని తెలిపారు. బీబీపేట్ ఎస్ ఏఓగా నాగేందర్ బాధ్యతలు. బీటీపీఎస్ క్లస్టర్ వ్యవహారాన్ని పరిశీలన అధికారిగా (ఏవో) నాగేందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్లస్టర్ పరిధిలోని బీటీపీఎస్, మార్గీ, ఫతేపూర్ గ్రామాల రైతులకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ పథకాలను త్వరితగతిన ప్రతి ఒక్కరికీ చేరవేయేందుకు కృషి చేస్తానని తెలిపారు. వెంట సాగు విధానాలపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు.

## జహీరాబాద్ లో ప్లాస్టిక్ నిషేధం పై విస్తృత అవగాహన





**జహీరాబాద్, జూన్ 03(ప్రజా జ్యోతి న్యూస్)** మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించేందుకు మున్సిపల్ యంత్రాంగం అవగాహన కల్పించింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరూ ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలని మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ చైర్మన్ యూనివర్స్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బస్టాండ్ తదితర బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్ నిషేధం పై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తో పాటు మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్ అటవీ శాఖ అధికారులు స్థానిక సీఐ ఎస్ఐ స్థాయి పోలీస్ అధికారులు కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, మెప్మా మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ స్వచ్ఛందంగా ప్లాస్టిక్ ను విడనాడి పర్యావర ణానికి హాని చేయని ప్రత్యామ్నాయ వస్తువు లను వినియోగించాలని కోరారు. ప్లాస్టిక్ రహిత జహీరాబాద్ గా మార్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## "స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి కృషి చేయాలి: వంశీ కృష్ణ"ఏ పి. ఏం. కల్హే ర్



**కల్హే ర్. 3.జూన్ ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వా ముఖ్య ఉద్దేశం. ప్రతి స్వయం సహాయక బృందం మహిళా ఒక కోటేశ్వరి రాలుగా చూడడమే ముఖ్య ఉద్దేశం.! సంగారెడ్డి జిల్లా లోని కల్హేర్ మండలం, గ్రామం మహాదేవ్ పల్లి గ్రామంలో గ్రామ సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీఎం వంశీ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ సంఘం అభ్యున్నతికి మహిళలు కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో లక్ష్యాలను సాధించడానికి క్రమశిక్షణతో పని చేయాలని చెప్పారు. కోశాధికారిగా (ట్రీసురిర్ ) బాధ్యతలు నిర్వహించే వారు ఆర్థిక వ్యవహారాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఉపాధ్యక్షురాలిగా, వైస్ చైర్పర్సన్గా పనిచేసే సభ్యులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. స్వయం సహాయక సంఘాల అభివృద్ధి కోసం ప్రతి సభ్యురాలు కృషి చేయాలని ఏపీఎం వంశీ కృష్ణ తెలిపారు..గ్రామ సంఘం అధ్యక్షురాలిగా గులాపల్లి లక్ష్మీ, కార్య దర్శిగా గుల మోగులవ్వ, కోశాధికారిగా గులాపల్లి అనిత, ఉపాధ్యక్షురాలిగా బైండ్ల కృష్ణవేణి, ఉప కార్యదర్శిగా చిన్నం మంజులలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ప్రియతమ నేతపై చెరగని 'రాజు' ముద్ర

**నర్సాపూర్‌లో అంబరాన్నంటిన మాజీ మంత్రి హరీశ్‌రావు జన్మదిన వేడుకలు**
**భారీ చిత్రపటానికి పూలమాలలు, క్షీరాభిషేకం.. టపాసుల హోరు, కేక్ కటింగ్‌తో సంబరాలు నిజమైన అభిమాని అంటే ఇతనే అంటూ ముక్తకంఠంతో కొనియాడిన స్థానికులు**






**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాజకీయ యవనికపై అలుపెరగని నిరంతర శ్రామికుడు, మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యుడు తన్నీరు హరీశ్‌రావుపై తనకున్న అచంచలమైన వీరాభిమానాన్ని 10వ వార్డు కౌన్సిలర్ బుల్లెట్ రాజు అత్యంత ఘనంగా చాటుకున్నారు. బుధవారం హరీశ్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని నర్సాపూర్ పట్టణ కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద బుల్లెట్ రాజు ఆధ్వర్యంలో శ్రేణులు, అభిమానులు అట్టహాసంగా సంబరాలు జరుపుకున్నారు.

**పాలధారలు.. టపాసుల హోరు..**

వేడుకల్లో భాగంగా మొదటగా పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన హరీశ్‌రావు భారీ చిత్రపటానికి కౌన్సిలర్ బుల్లెట్ రాజు పూలమాల సమర్పించి, ఘనంగా క్షీరాభిషేకం చేశారు. అనంతరం గగనతలాన్ని తాకేలా భారీ ఎత్తున విరజిమ్మిన టపాసుల వెలుగులు, శ్రేణుల నినాదాల మధ్య భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. 'జైహో హరీశ్‌రావు.. వర్ధిల్లాలి ప్రజానేత' అంటూ గులాబీ దళం చేసిన నినాదాలతో నర్సాపూర్ పురవీధులు మారుమోగాయి. వీరాభిమాని బుల్లెట్ రాజు భావోద్వేగంగా మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల కోసమే తపించే ప్రజా హృదయ విజేత హరీశ్‌రావుపై తనకు నాడు, నేడు, ఏనాడైనా చెరగని, అభిమానం ఉంటుందని చాటారు. నాడు మంత్రిగా నీటిపారుదల, వైద్య ఆరోగ్య, ఆర్థిక రంగాల్లో రాష్ట్ర ప్రగతికి ఆయన చేసిన సేవలు అజరామరమని కొనియాడారు. తన ప్రియతమ నేత ఆయురారోగ్యాలతో నూరేళ్లు వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

**టాక్ ఆఫ్ ది టౌన్..**

కౌన్సిలర్ బుల్లెట్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాల జోష్, హరీశ్‌రావుపై ఆయన కనబరిచిన నిఖార్సయిన ఆత్మీయ అనుబంధాన్ని చూసి అక్కడికి చేరిన జనమంతా నిజమైన అభిమాని అంటే ఇతనే అంటూ ముక్తకంఠంతో కొనియాడడం విశేషంగా నిలిచింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, 10వ వార్డు ఇన్‌చార్జ్ దుర్గప్పగారి నాగరాజు గౌడ్, సీనియర్ నాయకులు రింగుల ప్రసాద్, పట్టణ ప్రముఖులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ పాఠశాలలు





**తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూన్ 03:** బడిబాట కార్యక్రమంలో భాగంగా తూప్రాన్ లో ఈరోజు ఎల్‌కేజీ నుంచి 5వ తరగతి వరకు చదివే విద్యార్థుల ఇళ్లను సందర్శించి, వారి తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఇంగ్లీష్ మాధ్యమ బోధన, విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ వంటి ప్రత్యేకతలను వివరించారు. ఎల్‌కేజీ, యూకేజీ తరగతులకు ప్రత్యేక గది, కుర్చీలు, డెస్కులు, ఆట వస్తువులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధన, ప్రతిరోజూ హోంవర్క్, క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణం, ఏఐ ఆధారిత కంప్యూటర్ శిక్షణ వంటి సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. పాఠశాలలో ఇటీవల జరిగిన అభివృద్ధి పనులు, ప్రతినెల తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశాలు, విద్యార్థుల పురోగతిపై ప్రత్యేక పర్యవేక్షణ గురించి తెలుసుకున్న తల్లిదండ్రులు, యువకులు ప్రభుత్వ పాఠశాల కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోదని అభిప్రాయపడి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు జ్యోతి, శ్రీవాణి, మౌనిక, స్కావెంజర్ యాదగిరి, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొ న్నారు.

## నారాయణఖేడ్ ఇంచార్జ్ తహసీల్దార్ గా రాజు పాటిల్



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 3:** నారాయణఖేడ్ మండల ఇంచార్జ్ తహసీల్దార్ ప్రస్తుతం నాయబ్ తహసీ ల్దార్‌గా విధులు నిర్వహి స్తున్న రాజు పాటిల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నారాయణఖేడ్ తహసీల్దార్‌గా పని చేస్తున్న హసీనా బేగం కంది మండలానికి బదిలీ కావడంతో ఆమె స్థానంలో రాజు పాటిల్ కు ఇం చార్జ్ తహసీల్దార్ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ సిబ్బంది రాజు పాటిల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని రెవెన్యూ పరిపాలన, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

**సిద్దిపేట, జూన్ 3: భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)** సీనియర్ నాయకుడు, సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు బుధవారం జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. 1972 జూన్ 3న సిద్దిపేట ప్రాంతంలోని తోటపల్లి గ్రామంలో జన్మించిన హరీష్ రావు 54వ వసంతంలోకి అడుగుపెట్టారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా పూర్తి చేసి, కాకతీయ విశ్వవిద్యాలయంలో డిగ్రీ విద్యను అభ్యసించారు. 2004 నుంచి సిద్దిపేట నియోజకవర్గానికి వరుసగా ఎమ్మెల్యేగా ఎన్నికవుతూ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆయన, రాష్ట్రంలో నీటిపారుదల, మార్కెటింగ్, శాసన వ్యవహారాలు, ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖల మంత్రిగా వివిధ బాధ్యతలు నిర్వహించి తనదైన ముద్ర వేశారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు, పార్టీ శ్రేణులు మాట్లాడుతూ..ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. హరీష్ రావు నాయకత్వం, సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి ప్రజలకు మరింత మేలు చేకూర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## హరీశ్‌రావుపై వీరాభిమానం చాటుకున్న బుల్లెట్ రాజు

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు జన్మదిన వేడుకలను బుధవారం నర్సాపూర్ ప్రధాన చౌరస్తాలో గులాబీ శ్రేణులు పండగలా నిర్వహించాయి. 10వ వార్డు కౌన్సిలర్ బుల్లెట్ రాజు ఆధ్వర్యంలో హరీశ్‌రావు భారీ చిత్రపటానికి పూలమాల వేసి, పాలాభిషేకం చేశారు. అనంతరం టపాసులు కాలుస్తూ, కేక్ కట్ చేసి తీపి జల్లాలు చేసుకున్నారు. వీరాభిమాని బుల్లెట్ రాజు మాట్లాడుతూ.. నాడు మంత్రిగా హరీశ్‌రావు అందించిన అద్భుత సేవలను కొనియాడారు. ప్రియతమ నేతపై రాజు కనబరిచిన ఈ నిఖార్సయిన ఆత్మీయతను చూసి జనమంతా ముక్తకంఠంతో ప్రశంసించారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు గౌడ్, రింగుల ప్రసాద్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జనహృదయ నాయకుడు హరీశ్ రావు జన్మదిన వేడుకలు









**తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూన్ 03:** తెలంగాణ ప్రజల ఆశాజ్యోతి, జనహృదయ నాయకుడు తన్నీరు హరీశ్ రావు జన్మదిన వేడుకలు తూప్రాన్ మున్సిపల్ పరిధిలో బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బొంది రజిని రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా భారీ కేక్ కటింగ్‌తో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు సేవాభావాన్ని చాటారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రతాప్ రెడ్డి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం హరీశ్ రావు ప్రజాసేవ, తెలంగాణ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడుతూ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో వైస్ చైర్‌పర్సన్ సమత కాశిరెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది






**పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలే చిరునామా**

**ప్రభుత్వ బడుల గొప్పతనాన్ని చాటిన బడిబాట కార్యక్రమం**




**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) జూన్ 03:** బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం శేరి గ్రామంలో విద్యా చైతన్య యాత్ర కొనసాగింది. గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు చేరుకున్న విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు గ్రామసభ నిర్వహించి తల్లిదండ్రులకు విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, నాణ్యమైన బోధన, విశాలమైన తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్రీడా సౌకర్యాలు మరియు విద్యార్థుల ప్రతిభను వెలికితీసే అనేక అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలను కూడా విద్యార్థులకు అందిస్తున్నామని పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారి బుచ్చా నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం తదితర సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ప్రభుత్వ పాఠశాలలు కృషి చేస్తున్నాయని, తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని కోరారు. మన పిల్లల చదువే మన గ్రామ ప్రగతికి పునాది అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాలుష్య రహిత సమాజానికి సైకిల్ సంకేతం




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** ప్రకృతిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ సైకిల్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని ఎఫ్ఆర్ఓ దివ్య పిలుపునిచ్చారు. ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం నర్సాపూర్ అటవీ శాఖ అధికారులు వినూత్నంగా పర్యావరణ స్పృహను చాటారు. స్థానిక అటవీ కార్యాలయం నుండి ప్రధాన కూడలి వరకు సిబ్బందితో కలిసి భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. చెట్ల పెంపకం, కాలుష్య నియంత్రణే ధ్యేయంగా సాగిన ప్రదర్శన స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. ఎఫ్ఆర్ఓ దివ్య మాట్లాడుతూ.. సైకిల్ తొక్కడం వల్ల ఇంధన వినియోగం తగ్గి, కాలుష్య రహిత సమాజ స్థాపనకు దోహదపడుతుందన్నారు. సిబ్బంది సైకిళ్లపై తరలివచ్చి ఇచ్చిన ఈ పర్యావరణ సందేశం అత్యంత అభినందనీయమని, సమాజంలో మార్పునకు ఇదొక మంచి ఆదర్శమని పట్టణ ప్రజలు అభిప్రాయపడ్డారు. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సిద్ధిరాంసింగ్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు సాయిరాం, కరీముద్దీన్, రాజమణి, శ్రీధర్, బీట్ అధికారులు, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు...

**- బి ఆర్ ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు పురం మహేష్**





**మనోహరాబాద్, జూన్ 03 (ప్రజా జ్యోతి)** మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం కల్లకల్ బంగారం మా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాజీ మంత్రి హరీష్ రావుకు నిండు నూరేళ్లు ఉండాలని బి ఆర్ ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు పురం మహేష్, వేడుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు రాష్ట్ర నాయకులు శేఖర్ బాబు, మాజీ సర్పంచ్ నాగభూషణం, మెదక్ జిల్లా ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రేణు కుమార్,గ్రామాల అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, రాహుల్ రెడ్డి, ట్రావెల్లి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదిక రోడ్డులో మృగశిర చేపల సంత

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** మృగశిర కార్తినీ పురస్కరించుకుని నర్సాపూర్ పట్టణంలో చేపల విక్రయాలకు పురపాలక సంఘం ప్రత్యేక స్థలాన్ని కేటాయించింది. పాలకవర్గం సూచనల మేరకు పురపాలక సంఘం కమిషనర్ సాయికుమార్ బుధవారం అధికారులు, వ్యాపారులతో సమావేశమై.. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయం నుండి రైతు వేదిక వరకు ప్రధాన రహదారి పక్కన చేపల సంత నిర్వహించాలని నిర్ణయించారు. ప్రతి ఏటా పట్టణ కేంద్రంలో ఏర్పడే రద్దీ, ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీ ముందుగానే ఈ ముందస్తు ప్రణాళికను సిద్ధం చేయడం అభినందనీయమని, దీనివల్ల అటు కొనుగోలుదారులకు, ఇటు వ్యాపారులకు ఇబ్బందులు తప్పుతాయని స్పష్టం చేశారు.

## ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు...

**– బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఇమాంపూర్ శేఖర్ గౌడ్**



**మనోహరాబాద్, జూన్ 03 (ప్రజా జ్యోతి)** ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు శేఖర్ గౌడ్ మాట్లాడుతూ సిద్దిపేట్ ఎమ్మెల్యే మాజీమంత్రి హరీష్ రావు చల్లగా నిండు నూరేళ్లు ఉండాలని రైతులకు దేవుడు లాంటివాడు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎన్నో సేవలు అందించిన ఘనత మాజీమంత్రి హరీష్ రావుదని అన్నారు. ఈ కార్యక్రమంలో పంజాబీక్షపతి, రావెల్లి నరసింహులు, వెంకటేష్ గౌడ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంగా వదిలిన పైప్‌లైన్ గుంతలో పడి రైతు బర్రె మృతి





**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 03:** శివ్వంపేట మండలం ఉసిరిక పల్లి గ్రామంలో ఒక మనిషి నిర్లక్ష్యం ఒక మూగజీవి ప్రాణాలను బలిగొంది. తవ్విన గుంతను కప్పకుండా వదిలేయడం తో గేదె గుంతలో పడి చనిపోయింది.సుధాకర్ రెడ్డి తన సొంత పొలంలో పైప్‌లైన్ కోసం గుంత తీశాడు.రెండు రోజులుగా ఆ గుంతను మూయ కుండా, ఎలాంటి సంకేత బోర్డు,కంచె ఏర్పాటు చేయ కుండా వదిలేశాడు.మంగళవారం ఆ వైపు వెళ్తున్న బిక్షపతి గౌడ్‌కు చెందిన గేదె ప్రమాదవశాత్తు ఆ గుంతలో పడిపో యింది. స్థానికులు గమనించేలోపే గేదె ఊపిరి ఆడక చనిపోయింది.ఆ గేదె విలువ సుమారు రూ. 50,000 ఉంటుం దని బాధితుడు తెలిపాడు.తన జీవనాధారమైన గేదెను కోల్పోయిన బిక్షపతి గౌడ్,సుధాకర్ రెడ్డి నిర్లక్ష్యంగా గుంత ను వదిలేయడం వల్లనే తన గేదె మృతి చెందిందని తనకు న్యాయం చేయాలని రైతు బిక్షపతి రెడ్డి కోరారు.రైతులు పొలాల్లో పనులు చేసిన తర్వాత గుంతలు,ముళ్లకంచెలను సరిచేసి ప్రజలకు,పశువులకు ఇబ్బంది కలగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలి

**కొల్చారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ**

**నంబర్ ప్లేట్లు, సరైన పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**




**కొల్చారం (ప్రజాజ్యోతి) జూన్ 03:** కొల్చారం పోలీస్ స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది విధుల నిర్వహణ, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించే దిశగా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, బీట్ వ్యవస్థ అమలు, నేరాల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షించిన ఎస్పీ, స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని, సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్ఐ మోహినొద్దీన్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సైకిల్ డే సంబరాలు,,,,





















మై భారత్ యువ భారత్ ఆధ్వర్యంలో సైకిల్ డే,,,, కేంద్ర ప్రభుత్వం క్రీడలకు క్రీడ కార్యక్రమాలకు బాసటగా నిలుస్తుంది,,,,, సిద్దిపేట మై భారత్ యువ భారత్ ప్రోగ్రాం అధికారి కిరణ్,,,, ప్రజా జ్యోతి రామాయంపేట జూన్ 3,,,, రామాయంపేట పట్టణంలో సిద్దిపేట యువభారత్ మై భారత్ ఆధ్వర్యం లో సైకిల్ డే కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి యువకులు విద్యార్థులు పెద్ద ఎత్తున సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు రామాయంపేట పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ ఎస్ఐలు మరియు సిబ్బంది కూడా సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు సిద్దిపేట కేంద్ర క్రీడలు విభజన సర్వీసుల అభివృద్ధి శాఖ ప్రోగ్రాం అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం క్రీడలకు క్రీడా కార్యక్రమాలకు మరియు స్ఫూర్తికి అనేక సంవత్సరాలుగా పాటుపడుతుం దన్నారు ప్రతి క్రీడా కార్యక్రమాన్ని చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించడం యువకుల్లో చైతన్యం కలిగించడం ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రామాయంపేట సైకిల్ కోచ్ దండు యా దగిరి తదితరులు పాల్గొన్నారు

# మెదక్‌లో ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు..







మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు..

**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 03 :** జనహృదయ నేత జనం మెచ్చిన నాయకులు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు. హరీష్ రావు జన్మదిన వేడుకలను మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,న్యాయవాది జీవన్ రావు,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు పార్టీ శ్రేణులతో కలిసి మెదక్ పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్‌లో కేక్ కట్ చేసి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ రక్తదాన శిబిరంలో న్యాయవాది జీవన్ రావుతో పాటు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,పలువురు యువకులు, అభిమానులు రక్తదానాన్ని చేశారు.ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ గులాబీ జెండాను చేతబట్టినప్పటి నుంచి ఆయన అడుగుజాడల్లో నడిచిన వ్యక్తి తన్నీరు హరీష్ రావు అని పేర్కొన్నారు. 2001 నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో కేసీఆర్‌తో కలిసి ప్రతి జిల్లాను సందర్శిస్తూ ఉద్యమకారులను ఉత్తేజపరిచిన నాయకుడు హరీష్ రావు అని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కేసీఆర్ ప్రభుత్వంలో హరీష్ రావు ఇరిగేషన్ మరియు ఆర్థిక శాఖ మంత్రిగా సమర్థవంతంగా పనిచేశారని తెలిపారు. ఇరిగేషన్ మంత్రిగా కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని, ఆర్థిక శాఖ మంత్రిగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో విశేష కృషి చేశారని కొనియాడారు.ప్రజాసేవే ధ్యేయంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న హరీష్ రావు రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చూపుతున్న చిత్తశుద్ధి, అంకితభావం, సేవాతత్పరత ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. హరీష్ రావు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు.ఐమెదక్ ఎంసీహెచ్ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తం కొరత ఉందని తెలిసిన వెంటనే హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో రక్తదానం చేసిన యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, సేకరించిన రక్తాన్ని మెదక్ రక్తనిధి ద్వారా పేద ప్రజలకు అందుబాటులో ఉంచుతామని చెప్పారు. దీనివల్ల రక్తం కొరత సమస్య కొంత మేర తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మరోసారి మెదక్ జిల్లా తరపున,బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల తరపున హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి. జగపతి, కృష్ణారెడ్డి,గంగా నరేందర్, మున్సిపల్ కౌన్సిలర్ దీపక్ కుమార్,మాజీ కౌన్సిలర్లు మాయ మల్లేశం,ఆర్.కే. శ్రీనివాస్, చంద్రకళ,నాయకులు కృష్ణ గౌడ్, లింగా రెడ్డి, సోములు, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలా గౌడ్,మెదక్, హవేలీఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు మంజ గౌడ్, సీహెచ్. శ్రీనివాస్ రెడ్డి,నియోజకవర్గంలో వివిధ మండలాల సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీలు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సహాయ నిరాకరణలో అధికారులు - నేతల ఒత్తిళ్లు

**హైదరాబాద్ :** తెలంగాణ గ్రామీణ ప్రాంతాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ఇందిరమ్మ ఇళ్లు' పథకం ఇప్పుడు పల్లెల్లో తీవ్ర పొలిటికల్ హీట్ పుట్టిస్తోంది. ఎన్నికల హామీలలో భాగమైన 'ఆరు గ్యారంటీలలో' ఒకటైన ఈ పథకం కింద సొంత స్థలం ఉన్న నిరుపేదలకు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందిస్తోంది. పథకం ఉద్దేశం అద్భుతమైనదే అయినప్పటికీ, క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మాత్రం గ్రామాల్లో లొల్లికి, అధికార పార్టీలోనే అంతర్గత విభేదాలకు వేదికగా మారుతోంది. ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడత ప్రారంభించారు. మొదటి విడతలో భాగంగా నియోజకవర్గానికి సగటున 3,500 ఇళ్ల చొప్పున ప్రభుత్వం కేటాయించింది. అయితే, గ్రామాల వారీగా చూస్తే ఒక్కో పంచాయతీకి కేవలం 30 నుండి 40 ఇళ్లు మాత్రమే కోటాగా వస్తున్నాయి. కానీ, ప్రతి పల్లెలోనూ దరఖాస్తు చేసుకున్న ఆశావహుల సంఖ్య వేలల్లో ఉండటంతో అసలు సమస్య మొదలైంది. గ్రామంలో అర్హులైన నిరుపేదలు వందల సంఖ్యలో ఉంటే, కేటాయించిన అరకొర ఇళ్లను ఎవరికి ఇవ్వాలో తెలియక స్థానిక అధికారులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు తలలు పట్టుకుంటున్నాయి.గ్రామ సభల ద్వారా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక లీడర్లు, మండల స్థాయి నేతలు తమ అనుచరులకు, ఎన్నికల్లో తమ కోసం పనిచేసిన కేడర్‌కే ఈ ఇళ్లను కేటాయించాలని అధికారులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. మరోవైపు, అర్హుల జాబితాలో అనర్హులు ఉంటే రేపు విపక్షాలు రచ్చ చేస్తాయనే భయంతో అధికారులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. కొన్ని చోట్ల నేతల గొడవలు భరించలేక అధికారులు గ్రామ సభలను వాయిదా వేస్తున్న ఉదంతాలు లోకల్ మీడియాలో హెడ్‌లైన్స్‌గా మారుతున్నాయి.ఇందిరమ్మ ఇళ్ల కోటా పంచాయతీ కాస్తా కాంగ్రెస్ పార్టీలోనే తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. చాలా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ సీనియర్ నేతలకు, ఇటీవలే పార్టీలోకి వచ్చిన కొత్త నేతలకు మధ్య ఇళ్ల కోటా పంపకాలపై విభేదాలు భగ్గుమంటున్నాయి. ఎన్నికల్లో కష్టపడి పార్టీని గెలిపించిన మాకు

## తెలంగాణకు వర్షసూచన

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఈరోజు, రేపు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ముఖ్యంగా ఉత్తర, తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాలపై ఈ వర్షాల ప్రభావం ఉండనుందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండతో కలిపి మొత్తం 18 జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు 'ఆరెంజ్' అలర్ట్ ప్రకటించారు.ఈ భారీ వర్షాలతో పాటు బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులు సంభవించే ప్రమాదం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మరోవైపు, దేశవ్యాప్తంగా ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు రేపటిలోగా కేరళ, తమిళనాడు తీరాలను తాకనున్నాయి. ఈ నేపథ్యంలో నిన్న రాత్రి నుంచే పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రాత్రంతా ఎడతెరిపి లేకుండా వాన కురిసింది. రాబోయే రెండు రోజులు మరిన్ని భారీ వర్షాల సూచన ఉన్నందున, ముఖ్యంగా రైతులు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## రేవంత్‌తో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ భేటీ

**హైదరాబాద్ :** తెలంగాణ, దక్షిణాఫ్రికా మధ్య వాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసే దిశగా కీలక అడుగుపడింది. బుధవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ షిపోకోసా పౌలస్ మషాటిలే బృందం సమావేశమైంది. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ఈ భేటీలో ఇరుపక్షాల మధ్య పెట్టుబడులు, వాణిజ్య అవకాశాలపై ప్రధానంగా చర్చించారు.సమాచార సాంకేతికత (ఐటీ), ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, విద్య, నైపుణ్యాభివృద్ధి, మెడికల్ టూరిజం వంటి కీలక రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే దక్షిణాఫ్రికా కంపెనీలకు, పారిశ్రామికవేత్తలకు పూర్తి మద్దతు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు జీసీసీ హైదరాబాద్ కేంద్రంగా మారిందని, ప్రపంచస్థాయి వైద్య సదుపాయాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. ఈ ఏడాది డిసెంబర్‌లో జరగనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు దక్షిణాఫ్రికా ప్రతినిధి బృందాన్ని సీఎం ఆహ్వానించారు. ఈ సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనరసింహా కూడా పాల్గొన్నారు.భారత్, దక్షిణాఫ్రికా మధ్య చారిత్రక బంధం ఉందని డిప్యూటీ ప్రెసిడెంట్ మషాటిలే గుర్తుచేశారు. ఆఫ్రికన్ కాంటినెంటల్ ఫ్రీ ట్రేడ్ ఏరియా ద్వారా తెలంగాణ కంపెనీలకు విస్తృత మార్కెట్ అవకాశాలు లభిస్తాయని, ముఖ్యంగా ఫార్మా రంగంలో స్థానికంగా ఉత్పత్తి భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు.

## టికెట్ ధరలు పెంచుకోవడానికి అనుమతించిన తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు

**హైదరాబాద్ :** గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తాజా చిత్రం 'పెద్ది' ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతోంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమా టికెట్ ధరలను పెంచుకోవడానికి రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అనుమతించిన సంగతి తెలిసిందే. ఈ ఇరు రాష్ట్రాల ప్రభుత్వ పెద్దలకు రాంచరణ్ ఎక్స్ వేదికగా ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు: "తెలుగు సినిమా పరిశ్రమకు నిరంతరం మద్దతు, ప్రోత్సాహం అందిస్తున్న గౌరవనీయులైన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ గారు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు"